# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–2 తేదిః 24.9.2014.

దూరదర్శన్ తెలంగాణ ప్రాంతీయ చానల్‌కు ‘‘యాదగిరి’’ పేరును ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఖరారు చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో దూరదర్శన్ సప్తగిరి పేరుతో తెలుగు ప్రేక్షకుల కోసం ప్రసారాలు జరిగేవి. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రత్యేక ప్రసారాలు చేస్తూ ప్రాంతీయ ఛానల్ పెడుతున్నారు. ఈ ఛానల్‌కు దూరదర్శన్ యాదగిరి అనే పేరు పెట్టాలని సిఎం దూరదర్శన్ అధికారులను కోరారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి సంప్రదాయాలకు దూరదర్శన్ యాదగిరి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి కోరారు. దూరదర్శన్ యాదగిరి ఛానల్ ప్రసారాలు ఈ నెల 27 నుండి ప్రారంభిస్తామని హైదరాబాద్ దూరదర్శన్ అధికారులు తెలిపారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.